సంపుటి :02 సంచిక :187 పేజీలు :06 వెల ₹5

అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people



# జోరుగా ఇసుక అక్రమ రవాణా

ప్రభుత్వ ఆదాయానికి గండి

05

గురువారం 18, సెప్టెంబర్ 2025

# ఛత్తీస్ గఢ్ లో ఎన్ కౌంటర్

మహిళా మావోయిస్టు మృతి



04

# లక్ష్యం 2.50 లక్షల టన్నులు

- వానాకాలం ధాన్యం కొనుగోలుకు జిల్లాలో 260 కేంద్రాలు
- ధాన్యం కొనుగోళ్లకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

02

ఇసుక బుక్కుదామని

# తానే బుక్కయ్యాడు !

ఆ పోలీస్ అధికారి కక్కుర్తే వేరయా..

- రోడ్డుపై వెళ్తున్న ఇసుక లారీని ఆపి బెదిరింపులు
- వే బిల్లుపై అభ్యంతరం
- మైనింగ్‌శాఖకు అప్పగించకుండా సొంత నిర్ణయం
- తన ప్లాట్‌కు ఇసుక తరలింపు.. చివరకు మంత్రి పేషీకి గొడవ

02

కాసులకు కక్కుర్తి పడతారనేది రోటిన్ .. కానీ, హనుమకొండ - ములుగు హైవేలో పరిధి ఉన్న ఓ పోలీస్ స్టేషన్ కు చెందిన ఒక పోలీస్ సార్ ఇసుకకు కక్కుర్తిపడి నగుబాటుకు గురయ్యాడు. రోడ్డు మీద నుంచి ఇసుక లోడ్‌తో వెళ్తున్న లారీని ఆపి నానా గొడవ చేశాడు. వే బిల్లు చెల్లదంటూ అభ్యంతరం చెప్పాడు. సరే ఆ గొడవను మైనింగ్‌శాఖకు అప్పగిస్తే సరిపోయె. కానీ, సార్ ఆ పని చేయలేదు. తానే పూనుకుని ఇసుకను తన ప్లాట్ కు తరలించుకున్నాడు. అలా లారీ యాజమానిని బెదిరించి ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా 40 నుంచి 45 టన్నుల ఇసుక దోచేసుకున్నాడు.. లారీ యజమాని తర్వాత ఓ మంత్రి చెంతకు వెళ్లడం, పోలీస్ సార్.. పని పట్టడం అన్నీ చకచకా జరిగిపోయాయి.. ఈ కథాకమామీషు ఏంటో తెలుసుకోవాలంటే ఈ కథనం చదవాల్సిందే..

- అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి






# హాస్టల్ బియ్యం పక్కదారి

పట్టుబడిన వార్డెన్ రవి

05






04

# సుష్మాస్వరాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలి

# భూపాలపల్లిలో కుంటుపడిన అభివృద్ధి..

- ఇకనైనా నీ మళ్లింపులు ఆపి అభివృద్ధికి కృషి చెయ్
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

అక్షర దర్బార్, భూపాలపల్లి : అంబేద్కర్ చౌరస్తా నుండి 2 ఇంక్లైన్, ఓపెన్ కాస్ట్ వరకు రోడ్డు విస్తరణ మరియు సెంట్రల్ లైటింగ్ పనులకు టిఫిడిసి నిధుల నుండి 6 కోట్లు, CSR నిధుల నుండి 4 కోట్లు మంజూరు చేసి, శంకు స్థాపన పూర్తిచేసి పనులు ప్రారంభించగా, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే నిధులను ఇతర మండలాలకు తరలించడం వల్ల భూపాలపల్లి పట్టణ అభివృద్ధి నిలిచిపోయిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం బీఆర్ ఎస్ నాయకులతో కలిసి సుభాష్ కాలనీ బస్ స్టాండ్ సెంటర్లో నిరసన నిర్వహించి, అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగట్టారు. అధికారంలో



ఉండే కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇకనైనా పనులను ఆపకుండా అభివృద్ధి చేపట్టాలని కోరారు.

# పేకాటస్థావరంపై పోలీసుల దాడి

- పదకొండు మంది అరెస్టు, నగదు, 8 బైకులు స్వాధీనం

అక్షర దర్బార్, మొగుళ్ళపల్లి: మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పర్లపల్లి గ్రామంలో పేకాట స్థావరాలపై దాడి చేసి పలువురి పై కేసు నమోదు చేసి నట్లు మొగుళ్ళపల్లి ఎస్ఐ తెలిపారు. మొగుళ్ళపల్లి బి అశోక్ అందించిన వివరాల ప్రకారం 1 మండలంలోని పర్లపల్లి గ్రామ శివారు లోని నిర్మానుష్యమైన ప్రాంతంలో 11 మంది , పేకాట ఆడుతున్న సమాచారం మేరకు మొగుళ్ళపల్లి పోలీసులు పదకొండు జూదరులని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.29410 నగదు, 8 టూ వీలర్ లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన వారిని మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు.



## ఇసుక బుక్కుదామని

# తానే బుక్కయ్యాడు !

కాసులకు కక్కుర్తి పడతారనేది రోటిన్.. కానీ, హనుమకొండ - ములుగు హైవేలో పరిధి ఉన్న ఓ పోలీస్ స్టేషన్ కు చెందిన ఒక పోలీస్ సార్ ఇసుకకు కక్కుర్తిపడి నగుబాటుకు గురయ్యాడు. రోడ్డు మీద నుంచి ఇసుక లోడ్తో వెళ్తున్న లారీని ఆపి నానా గొడవ చేశాడు. వే బిల్లు చెల్లదంటూ అభ్యంతరం చెప్పాడు. సరే ఆ గొడవను మైనింగ్శాఖకు అప్పగిస్తే సరిపోయె. కానీ, సార్ ఆ పని చేయలేదు. తానే పూనుకుని ఇసుకను తన ప్లాట్ కు తరలించుకున్నాడు. అలా లారీ యాజమానిని బెదిరించి ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా 40 నుంచి 45 టన్నుల ఇసుక దోచేసుకున్నాడు.. లారీ యజమాని తర్వాత ఓ మంత్రి చెంతకు వెళ్లడం, పోలీస్ సార్.. పని పట్టడం అన్నీ చకచకా జరిగిపోయాయి.. ఈ కథాకమామీషు ఏంటో తెలుసుకోవాలంటే ఈ కథనం చదవాల్సిందే..

- ఆ పోలీస్ అధికారి కక్కుర్తే వేరయా..
- రోడ్డుపై వెళ్తున్న ఇసుక లారీని ఆపి బెదిరింపులు
- వే బిల్లుపై అభ్యంతరం
- మైనింగ్ శాఖకు అప్పగించకుండా సొంత నిర్ణయం
- తన ప్లాట్ కు ఇసుక తరలింపు.. చివరకు మంత్రి పేషీకి గొడవ



**అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి :**

అది హనుమకొండ – ములుగు హైవేలో పరిధి ఉన్న ఒక పోలీస్ స్టేషన్. ఆ స్టేషన్లోని ఓ పోలీస్ అధికారి స్టైలే వేరు. అక్కడా ఇక్కడా చేయి చాపింది చాలక.. సార్ రోడ్డు మీద పడ్డారు. ఇసుక రవాణా చేసే వాహనాలను ఆపి బెదిరిస్తున్నారు. తాజాగా ఒక ఇసుక లారీని అడ్డుకున్నాడు. వే బిల్లు చూసి.. 'ఇది టైం అయిపోయింది. నడువదు. కంప్లీట్ ఇల్లీగల్ అంటూ డ్రైవర్ను బెదిరించాడు. 'సార్.. నేను నిన్ననే లోడ్కు వే బిల్లు తీసుకున్నాను. కాకపోతే మధ్యలో లారీ మరమ్మతులకు గురైంది. రిపేర్ చేయించుకుని అన్లోడింగ్ కు బయల్దేరాను' అని డ్రైవర్ సమాధానమిచ్చాడు.. అయినా పోలీస్ సార్ సంతృప్తి చెందలేదు. ఒకవేళ సరైన పత్రాలు లేకుండా ఇసుక తరలిపోతుంటే, పోలీస్ సార్ మైనింగ్శాఖకు సమాచారం అందించాలి కదా.. సార్ ఆ పని చేయలేదు. పైగా డ్రైవర్నే బెదిరించి ఆ ఇసుకను హనుమకొండ నుంచి హైదరాబాద్ వెళ్లే రహదారిలోని తన ప్లాట్కు ఇసుక తరలించాడు. అక్కడ లారీలోని సుమారు 40– 45 టన్నుల ఇసుకను అన్లోడింగ్ చేయించాడు.

### - చివరకు తగ్గి బేరం..

లారీ లోడ్ ఇసుకను పోలీస్ సార్.. తన ప్లాట్ లో అన్లోడింగ్ చేయించుకోవడంతో మహదేవ్పూర్ మండలానికి చెందిన సదరు లారీ ఓనర్ సమస్యను ఓ మంత్రికి మొరపెట్టుకుంటాడు. మంత్రి వెంటనే స్పందించి ఓ పోలీస్ ఉన్నతాధికారితో మాట్లాడి, లారీ ఇసుక అన్లోడింగ్ చేయించుకున్న సంగతి చూడమన్నారు. ఈలోపు లారీ ఓనర్ తమ డ్రైవర్ ఇసుక ఆన్లోడింగ్ చేసిన ప్రదేశానికి వచ్చి చూడగా, ఇసుక కొంత తగ్గింది. అది అమ్మకం జరిగినట్లు అతడి దృష్టికి వచ్చింది. ఇక ఇక్కడే ట్విస్ట్.. అన్ లోడ్ చేసిన ఇసుకలో కొంత ఎలా తగ్గుతుందని ప్రశ్నించాడు. దీంతో మధ్యవర్తులు, వీళ్లు వాళ్లూ రంగంలోకి దిగారు. పరిష్కారానికి చర్చలు మొదలుపెట్టారు. మొత్తం 40– 45 టన్నుల ఇసుక, సుమారు రూ.90 వేల చేసే సరుకు అని, తనకు అంత మొత్తం ఇవ్వాల్సిందేనంటూ లారీ ఓనర్ పేర్కొన్నాడు. అంత ఇవ్వలేనంటూ పోలీస్ సార్.. బేరానికి దిగాడు. చివరకు ఆ ఒప్పందం రూ.40 వేలకు కుదిరింది. ఈ మేరకు పోలీస్ సార్.. రెండు రోజుల క్రితం లారీ యజమానికి ఆన్లైన్ ద్వారా రూ.10 వేలు పంపించాడు. ఇక మిగతా రూ.30 వేల సంగతి ఏమైందో తెలియదు గానీ.. ఇసుక కోసం పోలీస్ సార్ బెదిరించటం.. చివరకు తగ్గటం ఇసుక ట్రాన్స్ పోర్టర్లలో చర్చనీయాంశమైంది.



# లక్ష్యం 2.50 లక్షల టన్నులు

- వానాకాలం ధాన్యం కొనుగోలుకు 260 కేంద్రాలు
- ధాన్యం కొనుగోళ్లకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

అక్షరదర్బార్, వరంగల్: వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై గురువారం వ్యవసాయ, పౌర సరఫరాలు, సహకార, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ, తూనికలు, కొలతల శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025–26 వానాకాలం ధాన్యం కొనుగోలుకు సన్నదం కావాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఈ సంవత్సరంలో 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, సుమారు 260 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లినర్లు, డ్రైయ్యర్ లు, త్రాగునీరు, టార్పాలిన్స్, గన్ని బ్యాగులు, తేమ సాంద్రత కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం వ్యవసాయ శాఖ అధికారులు ఆయా మండలాల వారీగా ధాన్యం పండించిన రైతులు వివరాల నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ సీజన్ లో ఏ గ్రేడ్ రకం క్వింటాలు ధాన్యానికి రూ.2389, కామన్ రకానికి రూ.2369 ప్రభుత్వం ధర నిర్ణయించిందని, సన్నరకం ధాన్యానికి ప్రోత్సాహకం ఇస్తున్నందున అన్ని కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం ధాన్యం గుర్తింపు కోసం గ్రెయిన్ కాలిఫర్స్(డయల్ మైక్రోమీటర్) అందుబాటులో ఉంచాలన్నారు. వ్యవసాయ అధికారుల నివేదిక ఆధారంగా కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఎలక్ట్రానిక్ కాంటాలు ఉపయోగించాలని, ధాన్యం తూకం విషయంలో అవకతవకలు జరగకుండా చూడాలని తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీలు నిర్వహించి సీల్స్ పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో పండించిన ధాన్యం మిల్లింగ్ చేసేందుకు మిల్లులను ట్యాగింగ్ చేయాలని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు రవాణా చేసేందుకు సౌకర్యం కల్పించాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, సివిల్ సప్లై డీఎం సంధ్యారాణి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, డీఎం సురేఖ, డీఆర్డీఓ రామిరెడ్డి , డీసీఓ నీరజ, డీఏఓ అనురాధ, జిల్లా రవాణా అధికారి శోభన్, జిల్లా తూనికల కొలతల అధికారి, రైస్ మిల్లర్లు అసోసియేషన్ ప్రతినిధులు, రవాణా గుత్తేదారులు, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

అక్షర దర్బార్ చిట్యాల: మండల కేంద్రానికి చెందిన పెరుమాండ్ల కృష్ణగౌడ్ (36) చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. గ్రామానికి చెందిన కృష్ణ గౌడ్ మంగళవారం ఇంటికి వెళుతున్న క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడ్డాడు. దీంతో తీవ్ర గాయాలు అయ్యాయని కుటుంబ సభ్యులు తెలిపారు. చికిత్స నిమిత్తం హనుమకొండ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా , చికిత్స పొందుతూ మృతి చెందినట్లు చెప్పారు. మృతుడికి భార్య, కుమారుడు కుమార్తె ఉన్నారు.

# కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

**ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, దిష్టిబొమ్మ దహనం**

అక్షర దర్బార్, వెంకటాపురం, నూగూరు : అధికారి చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆధ్వర్యంలో వెంకటాపురం మండలంలో రైతులు, ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. కేసు: బహుళ జాతి మొక్కజొన్న విత్తన కంపెనీల మోసాలకు పాల్పడి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వకపోవడం, రైతుల ఆత్మహత్యలకు కారణమైన పరిస్థితులపై మాజీ మంత్రి కేటీఆర్, గుడవర్తి నర్సింహా మూర్తిని లక్ష్యంగా చేసుకుని ఆందోళన చేపట్టారు. కోర్సు నర్సింహా మూర్తి అన్నారు, "రైతులు చనిపోతే కేటీఆర్‌కి ఎందుకు కన్నీళ్లు రాలేదు?



బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ మార్పు రాలేదు. ప్రజల పక్షాన నిజాయితీగా పని చేసిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ ను రైతులు, స్థానికులు ప్రశంసించారు. ర్యాలీలో రైతులు కలెక్టర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేటీఆర్ దిష్టి బొమ్మను దహనం చేసి "కేటీఆర్ డౌన్" అంటూ నినాదాలు చేశారు.

# లక్ష్య సాధన కోసం పట్టుదలతో చదవాలి..

## కలెక్టర్ స్నేహ శబరీష్



అక్షర దర్బార్, పరకాల: హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరకాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలతో పాటు గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులను తరగతి గదుల్లో ప్రశ్నిస్తూ, వారి పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థినులు డాక్టర్, ఇంజినీర్స్ కావాలని ఆకాంక్షలు వ్యక్తం చేయగా, కలెక్టర్ పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. పోటీ పరీక్షలకు పుస్తకాలు అందజేస్తామని తెలిపారు. హాస్టల్, కిచెన్, వసతులను పరిశీలించిన కలెక్టర్, ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యాసన స్థాయి పెంపొందించడానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ డాక్టర్ నారాయణ, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# హృదయ ఆరోగ్యంపై అవగాహనకు కృషి

## ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం దక్కిన డాక్టర్ చంద్రమోహన్




పరకాల, అక్షర దర్బార్: హనుమకొండ జిల్లా కౌకొండకు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ మేకల చంద్రమోహన్ ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం దక్కించుకున్నారు. హృదయ ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు జేబీ ఫార్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని "మాక్సిమం మెంబర్ ఆఫ్ డాక్టర్స్ టేకింగ్ ఫర్ గుడ్ హార్ట్ హెల్త్" విభాగంలో ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ, "గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. సరైన ఆహారం, క్రమమైన వ్యాయామం, ఒత్తిడి నియంత్రణ తోపాటు క్రమం తప్పని వైద్య పరీక్షలతో గుండె జబ్బులను నివారించవచ్చు" అని తెలిపారు.



# బీజేపీలో చేరిన సీనియర్ కాంగ్రెస్ నేత రాజేశ్వరరావు

అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండల సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీటీసీ ఏండీగా రాజేశ్వరరావు బీజేపీలో చేరారు. పరకాల నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి డా. పగడాల కాళీ ప్రసాద్ రావు ఆయనకు కమలం కండువా కప్పి స్వాగతం పలికారు. కాంగ్రెస్‌లో గూటి రాజకీయాలు పెరగడంతో బీజేపీనే ప్రజలకు అభివృద్ధి చేయగల శక్తి అని రాజేశ్వరరావు పేర్కొన్నారు. రాజేశ్వరరావు చేరికతో పార్టీ బలం పెరుగుతుందని డా. కాళీ ప్రసాద్ తెలిపారు.



# కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడిగా తాళ్లపల్లి రాజు



అక్షర దర్బార్, పరకాల:హనుమకొండ నగరానికి చెందిన తాళ్లపల్లి రాజును కాంగ్రెస్ పార్టీ సేవాలాల్ పశ్చిమ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడిగా జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ నియమించారు. నియామక పత్రాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అందజేశారు. తన నియామకానికి సహకరించిన నేతలకు కృతజ్ఞతలు తెలిపిన రాజు, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సేవ చేయనున్నట్లు తెలిపారు.

# పరకాలలో రాజకీయ ప్రక్షాళన షురూ..

## బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ లో చేరిక



అక్షర దర్బార్, పరకాల: పరకాల మండలం మల్లక్కపేట గ్రామంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. గ్రామానికి చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో హనుమకొండలోని మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పిన ధర్మారెడ్డి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. "యూరియా దొరకక రైతులు చెప్పులు క్యూలైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చింది. పేదింటి ఆడ బిడ్డలకు తులం బంగారం ఎక్కడ ? ఫీజు రీయింబర్స్ మెంట్ ఏమైంది? ఆరోగ్యశ్రీ ఎందుకు ఆగిపోయింది? ఇచ్చిన 420 హామీల్లో ఒక్కటి కూడా అమలుకాలేదని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. ఇప్పటికే ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గుచూపుతున్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేయడానికి సిద్ధంగా ఉన్నారని ధర్మారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీ గ్రామ అధ్యక్షుడు బండి ఉదయ్ కిరణ్, తాళ్ల ప్రదీప్, బూత్ కమిటీ అధ్యక్షులు గురజాల శివరాజు, బొజ్జం శివ, కాంగ్రెస్ బూత్ కమిటీ అధ్యక్షులు చెన్న రాజేందర్, మండల అధ్యక్షులు, మాజీ వైస్ ఎంపీపీ చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచులు దుమాల శ్రీనివాస్, బయ్యా రాజేందర్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మోడల్ హౌస్ ను వేగంగా పూర్తి చేయాలి

## కలెక్టర్ సత్య శారద



అక్షర దర్బార్, దుగ్గొండి: వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం దుగ్గొండి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను పరిశీలించారు. నిబంధనల ప్రకారం, నాణ్యతతో మోడల్ హౌస్‌ను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఎనిమిది మండలాల్లో మోడల్ హౌస్‌లు పురోగతిలో ఉన్నాయని, వాటిని వేగవంతంగా ముగించాలని సూచించారు. తరువాత తహసిల్, ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, సిబ్బంది హాజరు, రిజిస్టర్లను పరిశీలించారు. బయోమెట్రిక్ హాజరుకు అనుగుణంగా డ్యూటీకి ఆలస్యంగా వచ్చిన సిబ్బందిపై షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన ఆర్జీలను త్వరగా పరిష్కరించాలని, రైతుల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి గణపతి, తహసిల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో అరుంధతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లాదెళ్లలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

అక్షర దర్బార్, పరకాల: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని జరుగుతున్న "సేవా పక్షం – 2025" లో భాగంగా దామెర మండలం లాదెళ్ల గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం జరిగింది. మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పరిసరాల్లో శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ, "సేవే మనకు నిజమైన పూజ. స్వచ్ఛ భారత్ ద్వారానే వికసిత్ భారత్ సాధ్యం అవుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, మండల కార్యదర్శి మాందాటి ఈశ్వరమ్మ, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, యువ మోర్చా జిల్లా సభ్యులు బత్తుల సుమంత్, అన్నబోయిన రోహిత్, జక్కుల శ్రీకాంత్, వేల్పుల సుధాకర్, కొలనుపాక సుధాకర్, డెంగు నవీన్, మాదాసి చిరంజీవి, రామంచి చిరంజీవి, పిడుగు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

## జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

అక్షరదర్బార్, చెన్నారావుపేట: గ్రామాల అభివృద్ధి బీజేపీ పార్టీ ద్వారానే సాధ్యమని వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పాపయ్యపేట శివారులోని అమ్రు తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ బాలాజీ, జర్పుల బాలులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కందాల చంద్రమౌళి, మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా డా. రాణా ప్రతాప్ రెడ్డి కమలం కండువాలు కప్పి కొత్తగా వచ్చిన వారిని బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, "రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం బీజేపీ వైపు ఆసక్తిగా చూస్తున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి అందరూ కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కిసరి సాంబరాజ, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, మరాఠీ ఉప్పలయ్య, మెర్గు యాకయ్య, మెర్గు నవీన్, తోటగిరి నారాయణ, బానోత్ నరేష్, పడిదం హరికృష్ణ, లావుడ్యా సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# అర్జున్ ను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు

అక్షర దర్బార్, పరకాల: పరకాల సీనియర్ జర్నలిస్ట్ కానుగంటి కర్ణాకర్ మనవడు "కనుగంటి అర్జున్" మొదటి జన్మదిన వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రూపురెడ్డిపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఏఎంసీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, కుంకుమేశ్వర ఆలయ మాజీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ డైరెక్టర్ పంచగిరి శ్రీనివాస్, పరకాల పట్టణ బిఆర్ఎస్ పట్టణ మహిళ అధ్యక్షురాలు గంట కళావతి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ వీర్ల పాప, బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు అంబిర ఉమ పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు.

## లంబాడ జాయింట్ యాక్షన్ కమిటీ దుగ్గొండి మండల అధ్యక్షుడిగా ధరావత్ రాజు

అక్షరదర్బార్ దుగ్గొండి# వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ లంబాడీ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ ఆదేశాల మేరకు, భూక్యా మత్రు రాథోడ్ ఆధ్వర్యంలో దుగ్గొండి మండలంలో లంబాడీ లంబాడి నూతన కమిటీ అధ్యక్షులు గా ధరావత్ రాజు ని ఎన్నుకున్నారు ఈ సమావేశంలో నర్సంపేట మండల లంబాడీ జేఏసీ కన్వీనర్ భూక్యా మత్రు రాథోడ్ , డివిజన్ గౌరవ అధ్యక్షులు జైరాం నాయక్, అజ్మీరా ధాంజ్య నాయక్, కొర్ర శోభన్, భూక్యా సుధీర్,దుగ్గొండి మండల వాసులు తదితరులు పాల్గొన్నారు.



## పత్తి అమ్మకాలకు పరిమితులు అన్యాయం

వరంగల్, అక్షర దర్బార్: పత్తి రైతులకు అమ్మకాల్లో ఆంక్షలు విధించడం అన్యాయమని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకే ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, గౌరవాధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి విమర్శించారు. యూరియా సబ్సిడీ ఎత్తివేత, దిగుమతులపై సుంకాల రద్దు రైతులను దివాలా తీయించే కుట్రలో భాగమని కేంద్రాన్ని వారు దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం 22 లక్షల కౌలు రైతులను గుర్తించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతాంగ సమస్యలపై ఈ నెల 25న జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించాలని ఏఐకే ఎఫ్ నిర్ణయించింది.




## ఛత్తీస్ గఢ్ లో ఎన్ కౌంటర్

### - మహిళా మావోయిస్టు మృతి



అక్షరదర్బార్, కొత్తగూడెం: ఛత్తీస్ గఢ్ లోని దండకారణ్యంలో మరోసారి తుపాకుల మోత మోగింది. భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక మహిళా మావోయిస్టు మృతి చెందింది. సుక్మా జిల్లా గుఫిడి –పెర్మాపారా అటవీ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం ఉందని సమాచారం అందుకున్న అక్కడి పోలీస్ అధికారులు భారీ భద్రతా దళాలను మోహరింపజేశారు. జవాన్లకు ఈక్రమంలో మావోయిస్టులకు ఎదురుపడి కాల్పులు ప్రారంభించారు. అప్రమత్తమైన జవాన్లు తిరిగి కాల్పులకు దిగారు. ఇరు వర్గాల మధ్య కొన్ని నిమిషాల పాటు భీకర పోరు జరిగింది. కాల్పుల అనంతరం జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకున్నారు. ఘటనా స్థలంలో ఒక మహిళా మావోయిస్టు మృతదేహాన్ని గుర్తించారు. సదరు మావోయిస్టుపై రూ.5 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆమెకు గతంలో సంభవించిన తొమ్మిది హింసాత్మక ఘటనలతో ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. అలాగే జవాన్లు ఘటనా స్థలంలో ఒక రైఫిల్, వైర్లెస్సెట్, ఎనిమిది డిటోనేటర్లను స్వాధీనం చేసుకున్నారు.

## మానసిక ప్రశాంతతతోనే మనోబలం

### చిట్యాలలో యోగా శిక్షణ ప్రారంభం

అక్షర దర్బార్, చిట్యాల: చిట్యాల మండలం జూకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు రోజుల ఉచిత యోగ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. హార్ట్ ఫుల్‌నెస్ యోగ సంస్థ నోడల్ కోఆర్డినేటర్ శ్రీ బొనగాణి లక్ష్మణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మానసిక ప్రశాంతత వల్లనే మనోబలం పెరుగుతుందన్నారు. దాంతో శరీరంలో వచ్చే ప్రమాదకర రుగ్మతలు తగ్గుతాయని వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజేందర్ ఆదేశాల మేరకు, గ్రామ ప్రముఖులు శ్రీ పల్లె బిక్షపతి సహకారంతో ఏర్పాటు చేయబడింది. తొమ్మిది, పది తరగతి విద్యార్థులు యోగ సాధనలో పాల్గొన్నారు. శిక్షకులు శ్రీ విష్ణు విద్యార్థులకు అనేక యోగా ఆసనాలను ప్రదర్శించి, వాటి శారీరక, మానసిక ప్రయోజనాలను వివరించారు. హార్ట్ ఫుల్‌నెస్ సీనియర్ అభ్యసి శ్రీ మాధవ రెడ్డి, గ్రామస్తులు శ్రీ ఇంద్రపాల రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించారు.





# 21 నుంచి కాకతీయ నృత్య నాటకోత్సవాలు

అక్షరదర్బార్, హనుమకొండ: తెలంగాణ ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి రెండు రోజులపాటు కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ నాట్య గురు, అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధ్యురాలు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం, ఓరుగల్లు చరిత్ర కాకతీయ వైభవం గుర్తుచేస్తూ రాణి రుద్రమ చారిత్రక నాటకం, ప్రజా సాహిత్య కళారూపాలు ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు గురువారం ఆమె ఒక ప్రకటనలో ఆయా విశేషాలు వివరించారు. 21వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు డాక్టర్ అలేఖ్య పుంజాల నృత్య దర్శకత్వంలో 30 మంది కళాకారులు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శిస్తారు. చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను కళ్ళ



ముందుంచే ఈ నృత్య రూపకాన్ని డాక్టర్ వద్దేపల్లి కృష్ణ రచించగా సంగీత దర్శకుడు వీబీ ఎస్ మురళి సంగీతం సమకూర్చారు. 22వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు తెలంగాణ డ్రమటిక్ అసోసియేషన్ సదానందం నిర్వహణలో రాణి రుద్రమ నాటకం, అనంతరం గద్దర్ ఫౌండేషన్ సూర్య ఆధ్వర్యంలో ప్రజా సాహిత్య కళా రూపాలు జీవన సంఘర్షణ ప్రదర్శనలు వుంటాయని డాక్టర్ అలేఖ్య పుంజాల వివరించారు. కాకతీయ నృత్య నాటకోత్సవాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభిస్తారు. తెలంగాణ మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్క, కొండా సురేఖ పాల్గొంటారు. ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇ వెంకటరామిరెడ్డి తదితరులు హాజరవుతున్నారు. తెలంగాణ సంగీత నాటక అకాడమి తొలిసారి నిర్వహిస్తున్న కాకతీయ సాంస్కృతికోత్సవాలు ఉచిత ప్రవేశం అని కళాభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి దిగ్విజయం చేయాలని డాక్టర్ అలేఖ్య పుంజాల ఆహ్వానిస్తున్నారు.

## వరంగల్ నగరంలో సుష్మాస్వరాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలి

### మాజీ మేయర్ డాక్టర్ టి రాజేశ్వర్ రావు

అక్షరదర్బార్, హనుమకొండ: తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ కాంస్య విగ్రహన్ని వరంగల్ నగరంలో ఏర్పాటు చేయాలని మాజీ మేయర్ డాక్టర్ టి రాజేశ్వర్ రావు, గొర్రెల, మేకల పెంపక దారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీజేపీ సీనియర్ నాయకుడు కన్నెబోయిన రాజయ్యయాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం బాలసముద్రములోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లుకు బీజేపీ ప్రతిపక్ష నాయకురాలుగా సుష్మ స్వరాజ్ పార్లమెంట్ లో సంపూర్ణ మద్దతు ప్రకటించారని తెలిపారు. తెలంగాణ చిన్నమ్మగా పిలిచే సుష్మ స్వరాజ్ కాంస్య విగ్రహన్ని వరంగల్ నగరం, హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించి సముచిత స్థానం ఇమడింప చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. విగ్రహం ఏర్పాటుకు రాజకీయాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాలు సహకరించాలని కోరారు. సమావేశంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు మంద ఐలయ్య, వంగాల సమ్మిరెడ్డి పాల్గొన్నారు.




## పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వపై టాస్క్ ఫోర్స్ దాడి

### –9.6 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం

అక్షర దర్బార్, పరకాల : పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం (పిడిఎస్) ద్వారా సరఫరా అయ్యే బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసి వ్యాపారం చేస్తున్న అనుమానంతో టాస్క్ ఫోర్స్ అధికారులు కమలాపూర్ మండలం మర్రిపల్లి గ్రామంలో దాడి చేశారు. చురుకైన దాడిలో తుమ్మల రమేష్ నివాసంలో తనిఖీలు చేపట్టి 9.6 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు రమేష్, పరిసర గ్రామాల నుండి బియ్యం కొనుగోలు చేశానని అంగీకరించాడు. స్వాధీనం చేసుకున్న బియ్యం మరియు ఇతర ఆస్తులను కమలాపూర్ పోలీసులకు అప్పగించి తదుపరి విచారణ జరుపుతున్నారు. టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆదేశాల మేరకు సీఐ కె. శ్రీధర్, ఎస్ఐ వీరస్వామి తదితరులు దాడిలో పాల్గొన్నారు. అధికారులు, పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బీసీ సంక్షేమ సంఘం నూతన జిల్లా, మండల కమిటీల ఎన్నిక

అక్షరదర్బార్, దుగ్గొండి : దుగ్గొండి మండలం గిర్నిబావిలోని జి ఆర్ బి కన్వెన్షన్ హాలులో బీసీ సంక్షేమ సంఘా నూతన జిల్లా యువజన, మండల, యూత్ కమిటీలను నియమించారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పర్యవేక్షించారు. జిల్లా యువజన సంఘం అధ్యక్షుడిగా కడారి సురేష్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా ముద్రబోయిన రమేష్ ముదిరాజ్, కార్యదర్శిగా కానుగుల కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా మట్ట రమేష్ యాదవ్, దుగ్గొండి మండల అధ్యక్షుడిగా పొన్నాల మహిపాల్, ఉపాధ్యక్షుడిగా చొప్పరి భాస్కర్ ముదిరాజ్, కొత్తపల్లి శివ, కార్యదర్శిగా మోకిడే శ్రీకాంత్, యూత్ కమిటీ అధ్యక్షుడిగా బోళ్ల శ్రీకాంత్, యూత్ ప్రధాన కార్యదర్శిగా బండారి ఉదయ్ కుమార్ ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘా నాయకులు డ్యాగం శివాజీ, మోకిడే దేవరాజు, ల్యాగల ప్రవీణ్, సింగరబోయిన నవీన్, ఇజ్జగిరి నరేష్, యార నర్సింహా, పెంతల రమేష్, పొన్నం రాజు పాల్గొన్నారు.





# రోడ్లపై ఇసుక లారీలను నిలుపొద్దు

### చర్ల- వెంకటాపురం రోడ్డుపై సీపీఎం శ్రేణుల బైఠాయింపు

అక్షర దర్బార్ (నూగూరు) వెంకటాపురం : వెంకటాపురం–చర్ల ప్రధాన రహదారిపై ఇసుక లారీలను నిలపొద్దని సీపీఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో గురువారం ప్రధాన రహదారిపై పార్టీ శ్రేణులు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ.. గత మూడు నెలలుగా ఇసుక లారీల వల్ల రోడ్లు పూర్తిగా ధ్వంసమై, ఆర్టీసీ బస్సులు రాకపోకలు లేక ఒకవైపు ప్రయాణికులు, విద్యార్థులు ఉద్యోగులు నానా అవస్థలు పడుతుంటే, ధ్వంసమైన రోడ్లపై ఇసుక లారీలను నిలిపి ఇసుక కాంట్రాక్టర్లు తమ ఇష్టారాజ్యంగా రోడ్లపైనే ఇసుక లారీలను లోడింగ్ చేస్తున్నారని ఆరోపించారు. దీంతో 30 కిలోమీటర్ల ప్రయాణం మూడు నుండి నాలుగు గంటలు పడుతుందని వాపోయారు. ఈ సమస్యపై గతంలో ఏటూరు నాగారం ఏఎస్పీ, వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ దృష్టికి సమస్య తీవ్రతను పార్టీ తీసుకువెళ్లిందన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్ టీఎస్ఎండీసీపీఓతో మాట్లాడారు. సమస్య పరిష్కారానికి పోలీస్ స్టేషన్లో ఇసుక కాంట్రాక్టర్లు, ప్రతినిధులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు, నాయకులు కుమ్మరి శ్రీను, కట్ల నరసింహాచారి, కోగిల మాణిక్యం, గొంది రమణయ్య, కోగిల ముతేష్, సంజీవ, కుర్సం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# లంబాడీల సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- పెద్దకుంటపల్లిలో ఘనంగా తీజ్ వేడుకలు

అక్షర దర్బార్, భూపాలపల్లి: లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఉదయం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకుంటపల్లి(11వ వార్డు)లో జరిగిన లంబాడీల తీజ్ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు, పెళ్లికాని యువతులు సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. అనంతరం డీజే పాటలకు యువతులతో కలిసి ఎమ్మెల్యే స్టెప్పులేసి సందడి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ...ఈ తీజ్ పండుగలో పెళ్లికాని యువతులు ఆట పాటలతో ఆనందంగా పాల్గొనడం మన ఆచారాలు, విలువలను భావితరాలకు తీసుకువెళ్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం లంబాడీ కులస్తుల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, లంబాడీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం కల్పించేందుకు



కృషి చేస్తుందని తెలిపారు. తీజ్ వంటి పండుగలు సామాజిక ఐక్యతకు, సాంస్కృతిక పరిరక్షణకు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థులను దగా చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

### ఎబీఎస్ఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గోల్కొండ సురేష్

అక్షర దర్బార్, చిట్యాల: ఏబీ ఎస్ ఎఫ్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్ గురువారం చిట్యాలలో మాట్లాడుతూ, ఫీజు రియంబర్స్మెంట్ పూర్తి స్థాయిలో ఇవ్వకపోవడం, ప్రభుత్వ హాస్టల్స్లో నాణ్యమైన భోజనం, విద్యా సౌకర్యాలు అందకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను అన్యాయం చేస్తున్నట్లు ఆరోపించారు. వారు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు: జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం, స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్లో సొంత భవనాలు నిర్మించడం, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడం, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే పూర్తి చేయడం. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వంశీ, సాయి, ప్రశాంత్ పాల్గొన్నారు.

# హాస్టల్ బియ్యం పక్కదారి..

### పట్టుబడిన వార్డెన్, కేసు నమోదు



అక్షర దర్బార్, పరకాల: పరకాలలో బీసీ హాస్టల్ వార్డెన్ అందె రవి విద్యార్థులకు అందాల్సిన 12 క్వింటాల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడ్డాడు. స్థానికులు అప్రమత్తమై పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో పంచనామా నిర్వహించి కేసు నమోదు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కలెక్టర్ స్నేహ శబరీష్ హాస్టల్స్ తనిఖీ చేసిన రోజే ఈ ఘటన వెలుగుచూడటం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. గత కొన్ని నెలలుగా బియ్యం వ్యాపారితో కుమ్మక్కై రవి అక్రమాలకు పాల్పడుతున్నాడని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ ఆరోపించారు. వార్డెన్పై తక్షణమే సస్పెన్షన్తో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# నర్సంపేట ఐరన్ అండ్ ప్లైవుడ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గొల్లపెల్లి కమలాకరచారి

అక్షర దర్బార్, నర్సంపేట: నర్సంపేట డివిజన్ ఐరన్ అండ్ ప్లైవుడ్ దుకాణాల సముదాయం అసోసియేషన్ అధ్యక్షుడిగా గొల్లపల్లి కమలాకరచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలు గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించబడి, నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్లోని మహాలక్ష్మి ఐరన్ & ప్లైవుడ్ దుకాణ యజమాని కమలాకరచారి సభ్యుల సమక్షంలో అధ్యక్షుడిగా నియమితులయ్యారు.ప్రధాన కార్యదర్శిగా శేర్ల యుగేంద్ర, ఉపాధ్యక్షులుగా వట్టే సాంబరెడ్డి, కోశాధికారిగా పెండెం కిరణ్, అలాగే కార్యవర్గ సభ్యులుగా తక్కలపల్లి గవాస్కర్ నియమితులయ్యారు.

# జోరుగా ఇసుక అక్రమ రవాణా

### - ప్రభుత్వ ఆదాయానికి గండి

అక్షరదర్బార్, టేకుమట్ల: టేకుమట్ల గ్రామ పరిసరాల్లో ఇసుక అక్రమ రవాణా రోజు రోజుకీ ఉద్ధృతమవుతోంది. నిత్యం వరుసగా ట్రాక్టర్లు పరిగెత్తుతుంటే, ఉదయానికల్లా రోడ్లు దుమ్ముతో కప్పుకుపోతున్నాయి. బండి ఏనుక బండి కట్టి, పదహారు బండ్లు కట్టి, అన్న సామెత గుర్తు చేసేలా ఇసుక బండ్లు



దూసుకెళ్తున్నాయి. దారి పొడవునా ఇసుక బండ్లు పరుగులు తీస్తుంటే, ప్రకృతి సంపద ఇసుక మాయమవుతోందన్న మాట ప్రజల్లో చర్చనీయాంశమైంది. ఈ ఇసుక దందా మరింత విస్తరిస్తే వచ్చే రోజుల్లో ప్రమాదం ఉందని గ్రామస్థులు వాపోతున్నారు.

# ములుగు జిల్లా కేంద్రంలో నూతన కోర్టును నిర్మించాలి

అక్షర దర్బార్, (నూగూరు) వెంకటాపురం – ములుగు జిల్లా కేంద్రంలో నూతన న్యాయస్థాన భవనాన్ని త్వరగా నిర్మించాలని కోరుతూ హైకోర్టు జస్టిస్ ఇవి వేణుగోపాల్, టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ అశోక్ గౌడ్, హైకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్ కి ములుగు జిల్లా న్యాయవాదులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.కొత్తగా ఏర్పడిన జిల్లాలో కొత్త కాంప్లెక్స్ అవసరమని,న్యాయ వ్యవస్థ కు మెరుగైన మరియు మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు.కోర్టు న్యాయ అధికారులకు నివాస వసతి అలాగే ప్రయోజనం పథకం ప్రకారం న్యాయవాదులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా న్యాయవాదులు,ములుగు జిల్లా బార్ ప్రెసిడెంట్ సిహెచ్ వేణుగోపాల చారి, జనరల్ సెక్రెటరీ రంగోజు బిక్షపతి, టీపీసీసీ లీగల్ సేల్ చైర్మన్ కిరణ్ కుమార్ వర్మ, న్యాయవాదులు శ్యాంప్రసాద్, బాలుక చంద్రయ్య పాల్గొన్నారు.



# నీలికుర్తి గోపాల మిత్ర భవనాన్ని ప్రారంభించాలి

అక్షర దర్బార్, మరిపెడ: నీలికుర్తి గోపాలమిత్ర భవనం దశాబ్ద కాలంగా పూర్తి అయినప్పటికీ ఇప్పటివరకు ప్రారంభం కానందుకు సీపీఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. గోపాలమిత్ర భవనం నీలికుర్తి, ఆనేపురం, బావోజీ గూడెం గ్రామాల పరిధిలో ఉంది. మండల సమితి తరపున వారిచ్చిన వినతిపత్రంలో, భవనాన్ని ప్రారంభించి పశు సంపద పరిరక్షణకు ఉపయోగకరంగా మార్చాలని జిల్లా పశు వైద్యాధికారి కిరణ్ కుమార్కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్, పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న, నాయకులు వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.






# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

**మీ నమ్మకమే మా బలం!**

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI NO.TELTEL/2022/81915